

తెలంగాణ పాలిటిక్స్

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 284 గురువారం 19 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

బరాక్ క్షిపణుల ఆధునికీకరణకు ఇజ్రాయెల్‌తో భారత్ కీలక ఒప్పందం



భారత నావికాదళానికి చెందిన బరాక్ పాయింట్ డిఫెన్స్ క్షిపణి వ్యవస్థ ఆధునికీకరణ కోసం కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌తో రూ.1,976.40 కోట్ల కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

2

ఫిలిప్పీన్స్ పర్యటన వేళ.. ప్రపంచ నేతలకు మోదీ అపురూప బహుమతులు



రెండు ప్రాంతీయ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొనేందుకు ఫిలిప్పీన్స్‌లోని మనీలాకు ప్రధాని నరేంద్ర మోదీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు దేశాధినేతలకు కొన్ని బహుమతులను ఆత్మీయంగా ఇచ్చారు.

2

తెలంగాణలో ఇందిరమ్మ కుటుంబ బీమా.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

కోటి కుటుంబాలకు రూ. 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం

ప్రస్తుత ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు

నవంబర్ 19న సిద్దిపేటలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం

అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీకి ఆదేశం

ప్రస్తుత లబ్ధిదారులకు నష్టం జరగకుండా చూడాలని స్పష్టత



2

తెలంగాణలోని కోటి పేద కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత బీమా కల్పించేలా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని' విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అన్ని బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం : సీఎం రేవంత్ రెడ్డి

2



ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణను తాము అమలు చేసి చూపించామని చెప్పారు. దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణను తాము అమలు చేసి చూపించామని చెప్పారు. దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీ చైర్మన్ ఫగ్గన్ సింగ్ కులస్తేతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.

తెలంగాణలో వ్యవసాయ సంస్కరణలకు జాతీయస్థాయి గుర్తింపు

2

తెలంగాణలో మరోసారి 'సర్' గడువు పొడిగింపు.. ఆదేశాలు జారీ చేసిన ఈసీ

బీఆర్ఎస్ అబద్ధాలు చెప్పడం మానుకోవాలి : నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్



తెలంగాణ నదీ జలాల్లో చుక్క నీటి వాటాను కూడా వదులుకోం.

బీఆర్ఎస్ హయాంలోనే కృష్ణా జలాలను ఏపీ ఎక్కువగా వాడుకుంది

మేం వచ్చాకనే తెలంగాణ ఎక్కువ నీళ్లను వినియోగించుకుంటోంది.

'తెలంగాణ నదీ జలాల్లో చుక్క నీటి వాటాను కూడా వదులుకోం. బీఆర్ఎస్ హయాంలోనే కృష్ణా జలాలను ఏపీ ఎక్కువగా వాడుకుంది. మేం వచ్చాకనే తెలంగాణ ఎక్కువ నీళ్లను వినియోగించుకుంటోంది. బీఆర్ఎస్ అబద్ధాలు చెప్పడం మానేయాలి' అంటూ నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. 'బీఆర్ఎస్.. తెలంగాణ ప్రజలకు అబద్ధాలు చెబుతోంది. కేటీఆర్ మాటలు తీవ్రంగా ఖండిస్తున్నాను. కేంద్ర జల్ జీవన్ మంచి నీటి పథకం కింద ఏపీ.. 1.8టీఎంసీలు తరలించే పనికి శ్రీకారం చుట్టింది. దీనిని మేము వ్యతిరేకిస్తున్నాం. దీనిపై కేంద్రానికి, కేఆర్ఎంబీకి మా అభ్యంతరాలు చెప్పాం. ఆ పనులు ఆపించడానికి అన్నీ విధాలుగా ప్రయత్నిస్తున్నాం. మేము మీలా ఏపీ పార్టీలు, నేతలతో లాలూచీ పడే వ్యక్తులం కాదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో కృష్ణా జలాలను ఏపీయే ఎక్కువగా వినియోగించుకుంది.

గత ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి వల్లే తెలంగాణకు ఎక్కువ నష్టం జరుగుతోంది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్న కేటీఆర్

సాగర్ ప్రాజెక్టు నుంచి ఏపీ 90 టీఎంసీల నీటి మళ్లింపునకు యత్నిస్తోందని ఆరోపణ

జల్ జీవన్ మిషన్ పేరుతో నీటి వినియోగానికి కేంద్రం సహకరిస్తోందని విమర్శ



2

తెలంగాణ సాగునీటి, తాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 90 టీఎంసీల కృష్ణా నది నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ ప్రక్రియకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరోక్ష సహకారం ఉంటోందని కేటీఆర్ పేర్కొన్నారు.

ప్రధానమంత్రి మోదీ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీరు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన విమర్శించారు.

బరాక్ క్షిపణుల ఆధునికీకరణకు ఇజ్రాయెల్‌తో భారత్ కీలక ఒప్పందం

భారత నావికాదళానికి చెందిన బరాక్ పాయింట్ డిఫెన్స్ క్షిపణి వ్యవస్థ ఆధునికీకరణ కోసం కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌తో రూ.1,976.40 కోట్ల కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. బుధవారం న్యూఢిల్లీలో రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో ఈ ఒప్పందంపై ఇరుదేశాలకు చెందిన అధికారులు సంతకాలు చేశారు. దీంతో భారత నావికాదళ యుద్ధనౌకలపై ఉన్న బరాక్ క్షిపణి వ్యవస్థల్లోని హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లను సమగ్రంగా ఆధునికీకరిస్తారు. పాత సాంకేతికత స్థానంలో కొత్త విడిభాగాలను అమర్చే అబోలెసెన్స్ మేనేజ్‌మెంట్ ప్రక్రియను కూడా ఈ ఒప్పందంలో భాగంగా నిర్వహిస్తారు. ఈ అప్‌గ్రేడ్ ద్వారా శత్రు దేశాల క్షిపణులు, ఇతర గగనతల దాడుల నుంచి భారత యుద్ధ నౌకలకు మరింత బలమైన, ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగల రక్షణ సామర్థ్యం లభిస్తుంది. బరాక్ క్షిపణి వ్యవస్థ అనేది యుద్ధ నౌకల పైనుంచి గగనతల ముప్పులను సమర్థవంతంగా అడ్డుకునే ఓ కీలకమైన రక్షణ కవచం. ఈ ఒప్పందంతో నావికాదళ సామర్థ్యం మరింత పటిష్టం అవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం : సీఎం రేవత్ రెడ్డి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎస్సీ, ఎస్టీలకు అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. అసెంబ్లీ స్పీకర్, కేబినెట్ మంత్రులుగా దళితులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వందేళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో తొలిసారి దళితుడికి వీసీగా అవకాశం కల్పించామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐటీలోనూ ఎస్సీ, ఎస్టీలకు వీసీ పదవులు కట్టబెడుతున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధుల్లో 50 శాతానికిపైగా ఎస్సీ, ఎస్టీల కోసమే వినియోగిస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు నేపథ్యంలో రేవంత్ సర్కార్‌ను ఫగ్గన్ సింగ్ కులస్తే కమిటీ ప్రశంసలతో ముంచెత్తింది. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తోపాటు కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గత ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి వల్లే తెలంగాణకు ఎక్కువ నష్టం జరుగుతోంది

జల్ జీవన్ మిషన్ పేరుతో ఏపీ చేపడుతున్న నీటి వినియోగానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తోందని మండిపడ్డారు. గతంలో ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరుగుతోందని అన్నారు. సాగర్ ప్రాజెక్టు వద్ద గత ఏడాది కాలంగా జరుగుతున్న పనులపై తెలంగాణ ప్రభుత్వానికి సమాచారం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఏపీ నీటి మళ్లింపు యత్నాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) అధికారికంగా ఏమైనా ఫిర్యాదు చేశారా? అని నిలదీశారు. అలాగే రాష్ట్ర తాగునీటి అవసరాల నిమిత్తం మిగిలిన 40 టీఎంసీల కేటాయింపులను కోరుతూ ప్రభుత్వం వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని అన్నారు.

బీఆర్ఎస్ అబద్ధాలు చెప్పడం మానుకోవాలి

: నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్

కృష్ణా నుంచి ఏపీ 4460 టీఎంసీలు తరలిస్తే తెలంగాణ 1993 టీఎంసీలు మాత్రమే వినియోగించుకుంది. మేం వచ్చాక ఏపీ 98.16 టీఎంసీలు తరలిస్తే.. తెలంగాణ 122.74 టీఎంసీలు వినియోగించుకుంది. ఏపీ కంటే తెలంగాణయే 24 టీఎంసీలు అధికంగా వినియోగించుకుంది. బీఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం మానుకోవాలంటూ మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు

ఫిలిప్పీన్స్ పర్యటన వేళ.. ప్రపంచ నేతలకు మోదీ అపురూప బహుమతులు

రెండు ప్రాంతీయ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొనేందుకు ఫిలిప్పీన్స్‌లోని మనీలాకు ప్రధాని నరేంద్ర మోదీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు దేశాధినేతలకు కొన్ని బహుమతులను ఆత్మీయంగా ఇచ్చారు. భారతీయ హస్తకళను, వస్త్ర సంప్రదాయాన్ని, సంస్కృతిక వారసత్వాన్ని అణువణువులోనూ ప్రదర్శించే, ప్రతిబింబించే వస్తువులను బహూకరించారు. మోదీ ఇచ్చిన కానుకలను ఆ నాయకులు ఆనందంగా స్వీకరించారు. రాజస్థాన్‌లో సుప్రసిద్ధమైన గోల్డెన్ పిచ్వాయ్ పెయింటింగ్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని బహూకరించారు. ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌కు సంప్రదాయమైన కశ్మీరీ పట్టు తివాచీ ఇచ్చారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోకు చోళ కాంస్య శిల్పాన్ని అందించారు. ధోక్రా కళాత్మక పడవను కంబోడియా ప్రధానమంత్రి హున్ మానెట్‌కు, బిద్రీవేర్ కళారూపాలను మయన్మార్ అధ్యక్షుడు మిన్ ఆంగ్ హ్లైంగ్‌కు, రాయల్ బ్లూ బనారసి పట్టు శాలువాను జపాన్ ప్రధాన మంత్రి సనాయే తకైచికి, జైపూర్ నీలిరంగు మట్టిపాత్ర కళాఖండాన్ని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్‌కు బహూకరించారు. రాజస్థాన్, కశ్మీర్, తమిళనాడు, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఇవి ప్రాచుర్యం పొందాయి.

ముచ్చటగొలిపే గోల్డెన్ పిచ్వాయ్ పెయింటింగ్..

రాజస్థాన్‌లో పేరు గాంచిన గోల్డెన్ పిచ్వాయ్ పెయింటింగ్‌ను ట్రంప్‌నకు మోదీ కానుకగా ఇచ్చారు. ఇది సంప్రదాయమైన వస్త్ర చిత్రకళ. దీనిలోని రంగులు, హంగులు ముచ్చటగొలిపేలా ఉంటాయి. ఈ కళాకృతిలోని బంగారు పూత ప్రత్యేమైన ఆకర్షణగా నిలుస్తుంది.

మెరుపు, మృదువుల కలయిక.. కశ్మీరీ తివాచీ..

ప్రసిద్ధ కశ్మీరీ తివాచీని ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్.. మోదీ నుంచి స్వీకరించారు. చేతితో అల్లిన ఈ పట్టు తివాచీ మెరుపు, మృదువుల కలయిక. సాధారణంగా దీన్ని తయారు చేయడానికి కళా నిపుణులకు సంవత్సరాల కాలం పడుతుంది.

తెలంగాణలో ఇందిరమ్మ కుటుంబ బీమా.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

తన నివాసంలో 'ఇందిరమ్మ బీమా', 'ఇందిరమ్మ చీరల పంపిణీ'పై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం వివిధ శాఖల ద్వారా రూ. 2 లక్షల వరకు జీవిత బీమా, రూ. 10 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం అందుబాటులో ఉందని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. ఈ పథకాలన్నింటినీ ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకువచ్చి, జీవిత బీమా మొత్తాన్ని రూ. 5 లక్షలకు పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. అయితే, ప్రమాద బీమా ప్రయోజనాలు యథాతథంగా కొనసాగుతాయని, ప్రస్తుత లబ్ధిదారులెవరూ నష్టపోకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న సిద్దిపేటలో నిర్వహించనున్న బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఈ పథకం దరఖాస్తుల ప్రక్రియను అధికారికంగా ప్రారంభించనున్నారు. దరఖాస్తులను గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచాలని, ఈ పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

ఇదే సమావేశంలో, అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారు. చీరలను తక్షణమే అన్ని జిల్లాలకు తరలించాలని, పంపిణీ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణలో వ్యవసాయ సంస్కరణలకు జాతీయస్థాయి గుర్తింపు

వ్యవసాయరంగంలో తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) పథకం కింద కేంద్రం నుంచి అత్యధిక నిధులు పొందిన తొలి రాష్ట్రంగా నిలిచింది. కేంద్ర నిధుల సాధనలో తెలంగాణ అరుదైన ఘనత సాధించింది. ూూూజ× పథకం కింద కేంద్రం నుంచి వ్యవసాయ రంగానికి అత్యధిక నిధులు పొందిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఈ సందర్భంగా వ్యవసాయరంగంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలే ఈ ఘనత సాధించడానికి కారణమని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపుగా దీనిని అభివర్ణించారు. మౌలిక సదుపాయాలు, మూలధన పెట్టుబడులు, సంస్కరణలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) పథకం కింద ఆర్థికసాయం చేస్తుంది. ఈ నిధులను సాధించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రూ. 1,087.64 కోట్ల ప్రత్యేక ఆర్థికసాయాన్ని అందించింది.

తెలంగాణలో మరోసారి 'సర్' గడువు పొడిగింపు..

ఆదేశాలు జారీ చేసిన ఈసీ

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ గడువును మరోసారి పొడిగిస్తూ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ గడువును మరోసారి పొడిగిస్తూ ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఎస్ఐఆర్ గడువును పొడిగించింది. డిసెంబర్ 10వ తేదీన ముగియాల్సిన ఎస్ఐఆర్ ప్రక్రియను డిసెంబర్ 22 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ముసాయిదాలో పేరు లేని అర్హులు.. ఈ అవకాశాన్ని వినియోగించుకుని.. తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించింది. డిసెంబర్ 15 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తామని వెల్లడించింది.

ఏపీ టన్నెల్ ప్రాజెక్ట్‌పై తెలంగాణ సర్కార్ ఎందుకు మౌనంగా ఉంది?: కవిత



నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టన్నెల్ పనులు చేపట్టినా రేవంత్ ప్రభుత్వం మౌనంగా ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత విమర్శించారు. పొరుగు రాష్ట్రం ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టు పనులు చేపడుతున్నా రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వం ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని నిలదీశారు.

నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుండి అక్రమంగా నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం భారీ టన్నెల్ ప్రాజెక్ట్ చేపట్టినా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అనుమతితోనే ఏపీ ప్రభుత్వం ఈ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టిందా? అని నిలదీశారు. ఏపీ ప్రభుత్వం ఇంత భారీ ఎత్తున ప్రాజెక్టు పనులు చేస్తున్నా తెలంగాణ ప్రభుత్వానికి కనీస సమాచారం లేదా? అంటూ మండిపడ్డారు.

సంపాదకీయం

విలీనమొక్కటే చాలదు, విజన్ కూడా కావాలి!



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేయనున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి ఈ ప్రక్రియ కొత్తదేమీ కాదు. పన్నెండేళ్ల క్రితం అంటే పదో తరగతి పరీక్షలు విద్యాహక్కు చట్టం--2009 సూచించిన సీసీఈ విధానంలో జరిగే నాటికే ముందుకు రావాల్సిన అంశం. తర్వాత కేంద్రం ప్రతిపాదించిన నూతన విద్యా విధానం--2020 నాటికైనా విలీనం చేయాల్సింది. కనీసం ఇప్పటికైనా విలీన నిర్ణయం జరగటం హర్షించదగ్గ అంశమే. అయితే మాటలతో సరిపెట్టుకుంటే సరిపోదు. సంస్థాగత మార్పులు, వ్యవస్థాగత మార్పులకు శ్రీకారం చుట్టాలి. తెలంగాణ విద్యా కమిషన్ ఇచ్చిన నివేదిక కూడా ఆ దిశగా పనికొస్తుంది.వ్యవస్థాగతంగా చూసిన ప్పుడు పాఠశాల విద్యను మూడు భాగాలుగా విభజించాలి. మూడు పాలనా వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. అంటే తెలంగాణ ఫౌండేషన్ స్కూల్స్ (అంగన్‌వాడీ కేంద్రాలు) నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్య, 5 నుంచి 8వ తరగతి వరకు మాధ్యమిక పాఠశాల వ్యవస్థ, 9 నుంచి 12 వరకు ఉన్నత పాఠశాల వ్యవస్థగా రూపుదిద్దుకోవాలి. వ్యవస్థాగత సర్దుబాటులో ప్రాథమిక పాఠశాల నుంచి 5వ తరగతిని మాధ్యమిక పాఠశాలకు తెచ్చి, ఉన్నత పాఠశాలల్లోని 6, 7, 8 తరగతులతో కలిపి మాధ్యమిక పాఠశాల వ్యవస్థ రూపుదిద్దుకోవాలి. ఇప్పటికే ఉన్న 18వేల ప్రాథమిక పాఠశాలల్లో, 4,100 ప్రాథమి కోన్నత పాఠశాలలను తరగతుల మార్పులతో సరిదిద్దే అవకాశం ఉంది. ఇక ఉన్నత పాఠశాలల్లోని 9, 10 తరగతులకు 11, 12 తరగతులు జోడించాలి. మొత్తం 5,100 ఉన్నత పాఠశాలల్లో ఇంటర్మీడియట్ తరగతులను, 426 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 9, 10 తరగతులను వ్యవస్థీకరించాలి. సరైన విద్యార్థుల నమోదు లేని జూనియర్ కళాశాలలు, ఉన్నత పాఠశాలల విషయంలో కూడా విద్యాశాఖ ఒక నిర్దిష్ట నిర్ణయం తీసుకోవాలి. మూడంచెల విద్యా వ్యవస్థకు రూపకల్పన చేయకుండా విలీనం ప్రక్రియ జరిపిస్తే అది మరింత గందరగోళానికి దారితీస్తుంది. ఈ మార్పులోకి రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రతిపాదన చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను అంతర్భాగం చేయాల్సిన అవసరం కూడా ఉంది. అంతేకాదు ఇంటర్ తరగతులకు అవసరం అయిన బోధనా సిబ్బంది సర్దుబాటు లేదా ఏర్పాటు అత్యవసరం. 2027 జూన్ నుంచి ఈ మార్పు అమలు జరిగినా, ముందస్తుగానే ఆ కసరత్తు జరగాలి. సంస్థాగత మార్పుల విషయానికి వస్తే-- బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు ఇవి రెండూ కొనసాగవలసిన అవసరం లేదు. ఇకపోతే ప్రభుత్వం ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాల విద్యా బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా పాఠశాల విద్యా పరిపాలనా ప్రక్రియ సులభతరం అవుతుంది.తాజా 2025--26 యుడైస్ గణాంకాలు కూడా ప్రైవేటు పాఠశాల వ్యవస్థ పెరుగుదలనే సూచిస్తున్నాయి. గత పాలకులు చట్టాలను చాప చుట్టి ప్రైవేటు విద్యా వ్యవస్థ చంకలో పెట్టారు. చట్టసభల నిండా ప్రైవేటు విద్యా వ్యాపారులు తిష్ట వేయడమే అందుకు ప్రబల తార్కాణం. ఇకపోతే, రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 426 ఉండగా, 1292 ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. అంతేకాదు, ఎక్కువమంది విద్యార్థులు ప్రైవేటు జూనియర్ కళాశాల వ్యవస్థలోనే అధిక ఫీజులు కట్టి చదువుతున్నారు. సౌకర్యాలు అంతగా లేకపోయినా, అర్హులైన బోధనా సిబ్బంది పెద్దగా లేకపోయినా ప్రైవేట్ జూనియర్ కళాశాలలనే ప్రజలు ఎందుకు ఆదరిస్తున్నారంటే-- ప్రాథమికంగా ప్రభుత్వ కళాశాలల్లో జవాబుదారీతనం లోపించడం, ప్రైవేటు కళాశాలల్లో ఇంటర్‌తోపాటు జీ, టోఫెల్ లాంటి శిక్షణ లభించడం కూడా ఒక కారణంగా చెప్పవచ్చును. ప్రైవేటు విద్యా వ్యవస్థలో బలవంతంగా కోచింగ్ రుద్దడంపై నిషేధం విధించాలని తెలంగాణ విద్యా కమిషన్ కూడా స్పష్టంగా చెప్పింది.ఇక ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణల కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున ఇంటర్మీడియట్ స్థాయిలో లేబొరేటరీ టెక్నీషియన్, నర్సరీ శిక్షణ, పారిశ్రామిక శిక్షణ, కంప్యూటర్ విద్య, కృత్రిమ మేధా విద్య, ఫ్యాషన్ డిజైనింగ్, అగ్రికల్చర్ మేనేజ్‌మెంట్, సెరీకల్చర్, హార్టికల్చర్ తదితర రంగాల్లో ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక శిక్షణ ఇప్పించగలిగితే విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కొంత భరోసా కల్పించినట్లు అవుతుంది. అందుకే ఇప్పుడు విలీనం మాత్రమే కాదు! విద్యా విజన్‌లో కూడా మార్పు తేవాల్సిన అవసరం ఉంది.

రీజియన్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, నవంబర్ 18(తెహెల్కా న్యూస్)

రెండు రోజులుగా బెంగళూరులో నిర్వహిస్తున్న తొలి కామన్వెల్త్ పార్లమెంటరీ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి బెంగళూరులోని విధాన్ సౌధలో తొలిసారిగా నిర్వహించిన కామన్వెల్త్ పార్లమెంటరీ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్‌లో కోదాడ శాసనసభ్యురాలు శ్రీమతి పద్మావతి రెడ్డి రెండు రోజులుగా పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలు, శాసన వ్యవస్థల బలోపేతం, ప్రజాప్రతినిధుల బాధ్యతలు, ప్రజా సమస్యల పరిష్కారంలో చట్టసభల పాత్ర వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులతో అభిప్రాయాలను పంచుకోవడంతో పాటు, వారి అనుభవాల ద్వారా పలు నూతన విషయాలను తెలుసుకునే అవకాశం లభించిందని పద్మావతి రెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, శాసన వ్యవస్థల పటిష్టత, సమర్థవంతమైన పాలన దిశగా ఇలాంటి జాతీయ స్థాయి సదస్సులు ఎంతో విజ్ఞానదాయకంగా, దోహదకరంగా నిలుసా యని ఆమె పేర్కొన్నారు. జరిగిన ఈ పార్లమెంటరీ సదస్సులో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని



కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు.

భువనగిరిలో1,894మందికి నూ తనచేయూత పింఛన్లు పంపిణీ

-లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అంద జేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 18-11-2026.

భువనగిరి పట్టణంలోని ఏకే ప్యా లెస్‌లో ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరి ఎమ్మె ల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని భువనగిరి మండల, మున్సిపాలిటీపరిధిలో నూతనం గా చేయూ తపింఛన్లు మంజూరై న లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అం దజేశారు. భువనగిరి మండలం లో 1,044 మందికి,భువనగిరి మున్సిపాలిటీలో 850 మందికి కలిపి మొత్తం 1, 894 మందికి నూతనపింఛన్లు మంజూరయ్యా యి. ఈ సందర్భంగా లబ్ధిదారు లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే. ప్రభుత్వం అంది స్తున్న ఆర్థిక సహా యాన్నిసద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికా రంలో ఉండి ప్రజలసంక్షేమాన్ని విస్మరించిందని, అర్హులైన అనేక మంది పింఛ న్ల కోసం ఎదురుచూసే పరిస్థితిక ల్పించిందని విమర్శించారు. ప్రజల సమస్య లను పట్టించుకో కుండా పాలన సాగించిన గత ప్రభుత్వాని కి,ప్రజల అవసరాల ను గుర్తించి సంక్షేమ ఫలాలను అందిస్తున్న ప్రస్తుత ప్రజా ప్రభు త్వానికి ఎంతో వ్యత్యాసం ఉం దని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా యకత్వంలోనికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు అర్హులైన పేద లకు సంక్షేమ పథకాలు అందించ డంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు,నిరుపేదల కుచేయూత పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా క ల్పించ డం ప్రభుత్వ సామాజిక బాధ్యతగా భావిస్తోందన్నారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పింఛన్ల కోసం ఎదురుచూసిన అర్హులకు నేడు మంజూరు ప్రొసీడింగ్స్ అం దడంప్రజాప్రభుత్వ సంక్షేమ పాల నకు నిదర్శన మనిపేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధిని స మతుల్యంగా ముందుకు తీ సుకెళు న్నామని తెలిపారు. భువనగిరి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందే లాతన వంతుబాధ్య తగాపని చేస్తానని ఎమ్మెల్యే కుంభం అని ల్ కుమా ర్ రెడ్డి తెలిపారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి -రవికుమార్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తి,మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల- వెంకటేశ్వర్లు,ఆత్మ కమిటీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణా రెడ్డి,భువనగిరి చందుపట్ల జూఖిం చైర్మన్లు పక్కిర్ కొండల్ రెడ్డి,జీలుగు సతీష్ పవ న్,సీ నియర్ కాంగ్రెస్ నాయకులు మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షు లు ఎల్లంల జంగయ్య యాదవ్, కూర వెంక టేశ్,అన్ని గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు,ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు లబ్ధిదారులుపాల్గొన్నారు.



మధుమేహంతో అవయవాలకు నిశ్శబ్ద ముప్పుతిమ్మిర్లు, పాదాల పుండ్లను నిర్లక్ష్యం చేయొద్దు!

-చేతులు, కాళ్లలో తిమ్మిర్లు.. పాదాల్లో మంట, పుండ్లు కనిపిస్తే అప్రమత్తం కావాలి -- డా. జి. హరిచరణ్

హైదరాబాద్: నవంబర్ 18 తెహెల్కా న్యూస్ ;

మధుమేహం అంటే కేవలం రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడమే కాదని, దీర్ఘకాలం పాటు రక్తంలో చక్కెర నియంత్రణలో లేకపోతే శరీరంలోని కీలక అవ యవాల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అపోలో హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్, లిపిడాలజిస్ట్ డా. జి. హరిచరణ్ తెలిపారు. ముఖ్యంగా గుండె, మూత్రపిండాలు, కళు ళ, నరాలు, రక్తనాళాలు మధుమేహం కారణంగా దెబ్బ తినే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. మధుమేహ బాధితుల్లో చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, మంట, జలదరింపు, పాదాలు మొద్దుబారడం, రాత్రి వేళ నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. వీటిని డయా బెటిక్ న్యూరోపతి (నరాల సమస్యలు)గా పరిగణి ంచాలని పేర్కొన్నారు. వయస్సు పెరగడం వల్ల వచ్చే సాధారణ సమస్యలుగా భావించి వైద్య పరీక్షలను వాయిదా వేయడం సరికాదన్నారు.అలాగే మధు మేహం కారణంగా నరాలు దెబ్బతినడం, పాదాలకు రక్తప్రసరణ తగ్గడం వల్ల చిన్న గాయాలు సైతం తీవ్రమైన పుండ్లుగా మారే అవకాశం ఉందని తెలిపారు. సరైన సమయంలో చికిత్స అందకపోతే ఇన్ఫెక్షన్లు, గ్యాంగ్రీన్ వంటి సమస్యలు ఏర్పడి, కొన్ని సందర్భాల్లో కాలు తొలగించాల్సిన పరిస్థితి కూడా రావచ్చని హెచ్చరించారు.

-మధుమేహ బాధితులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

ప్రతిరోజూ పాదాలను పరిశీలించుకోవాలి. చెప్పులు లేకుండా నడవకూడదు. రక్తంలో చక్కెర స్థాయిలు, రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలి. వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా హెచ్‌బీఏ1సీ (HbA1c) పరీక్ష చేయించుకోవాలి. కళ్ళు, మూత్రపిం డాలు, నరాలు, పాదాలకు సంబంధించిన పరీక్షలను నిర్దిష్ట వ్యవధిలో చేయించుకోవాలి. సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడుతూ, తగిన వ్యాయామం చేయాలని సూచించారు.పాదాల్లో గాయం, వాపు, ఎరుపు, చీము లేదా చర్మం నల్లగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. నొప్పి లేకపోయినా



పాదాలపై ఏర్పడిన గాయాలను నిర్లక్ష్యం చేయ కూడదని స్పష్టం చేశారు. మధుమేహాన్ని ముందుగానే గుర్తించి, సరైన వైద్య చికిత్సతో పాటు జీవనశైలిలో తగిన మార్పులు చేసుకుంటూ చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకుంటే కీలక అవయవాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డా. హరిచరణ్ పేర్కొ న్నారు. మధుమేహంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

వలిగొండ మండలంలో 1,105 మందికి చేయూత పింఛన్లు

-లబ్ధి దారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 18-11-2026.

వలిగొండ మండలంలో నూతనం గా చేయూత పింఛన్లు మంజూరై న 1,105 మంది లబ్ధిదారులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అని ల్ కుమార్ రెడ్డి ఈ రోజు సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిం చిన కార్యక్రమంలో ముఖ్య అతి ధిగా పాల్గొని మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడం ప్రభుత్వబాధ్యత అని, ఆ బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్వర్తిస్తోం దని అన్నారు. పింఛన్ కోసం అర్హులై న వారునా యకుల చుట్టూ,ప్రభు త్వ కార్యాలయాల చుట్టూ తిర గాల్సిన పరిస్థితి ఉండకూడదని, అర్హతే ప్రామాణి కంగా సంక్షేమ పథకాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభు త్వం పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ అనేక మంది అర్హులకు పింఛన్లు అందించడంలో విఫలమై ందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చి న హామీలను అమలు చేస్తూ, గతంలో పెండింగ్‌లో ఉన్న సమ స్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల అవసరాలు,పేద కుటుం బాల సంక్షేమమే ముఖ్యంగా మా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, భువనగిరి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే

తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గరిసె రవి,స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి,వేము లకొండ శ్రీ మత్స్యగిరి దేవస్థాన చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, సీని యర్ కాంగ్రెస్ నాయకులు,అన్ని గ్రామాల సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు, పిఎసి ఎస్ వైస్ చైర్మన్,డైరెక్టర్లు,ఇతర నాయకులు, అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ కేటీఆర్ పై ఫైరైన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

(హైదరాబాద్ నవంబర్ 18 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

తెలంగాణ రాష్ట్ర సాధనలో సోనియా గాంధీ పాత్రను ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. ఆంధ్ర ప్రాంతం నుంచి 32 మందికి పైగా ఎంపీలు ఉన్నప్పటికీ, ఇచ్చిన మాటకు కట్టుబడి యూపీఏ భాగస్వామ్య పక్షాలను ఒప్పించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ కుటుంబంలోని ఐదుగురు సభ్యులు సోనియా గాంధీని కలిసి కృతజ్ఞతలు తెలిపారని ఎంపీ పేర్కొన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీని పక్కన పెట్టి కేసీఆర్ ఆ పదవిని చేపట్టారని, అమెరికా ఉద్యోగం వదిలి వచ్చిన కేటీఆర్‌కు మంత్రి పదవి ఇచ్చారని విమర్శించారు. ఒకే కుటుంబంలో ముఖ్యమంత్రి, ఇద్దరు మంత్రులు, లోక్‌సభ ఎంపీ, రాజ్యసభ ఎంపీ పదవులు దక్కాయని ఆరోపించారు. బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఎంపీ విమర్శించారు. సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పులు చేయడం వల్ల, ప్రస్తుతం నెలకు రూ.8 వేల కోట్ల మేర వడ్డీ భారం పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రెండున్నరేళ్లలో పేదలకు సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తోందని వివరించారు. 'మహిళా శక్తి' పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తుంటే, కేటీఆర్ వాటిపై వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలోని కోటికి పైగా కుటుంబాలకు రూ.5 లక్షల బీమా పథకాన్ని అందిస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. నవంబర్ 19న సిద్దిపేటలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని బీఆర్ఎస్ నాయకులు కూడా స్వాగతించాలని, అవసరమైతే కేటీఆర్ కుటుంబ సభ్యులు సైతం దీనిని



పొందవచ్చని అన్నారు. చేర్యాలలో జరిగిన పెన్షన్ ప్రొసీడింగ్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజకీయ రసాభాస చేసేందుకు ప్రయత్నించారని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజువారీ ప్రెస్‌మీట్లు, ట్వీట్లతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను అడ్డుకోవడం బీఆర్ఎస్ మానుకోవాలని సూచించారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ స్పష్టం చేశారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

-సి.ఎస్. సంజయ్ జాజులి

(హైదరాబాద్, నవంబర్ 18 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలుపై నేడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి ఉప్పల్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, పౌర సరఫరాల కమిషనర్ నాగిరెడ్డి, కార్మిక శాఖ కార్యదర్శి హరిచందన, ఐ.టి శాఖ ప్రత్యేక కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీతో పాటు అన్ని మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం వివిధ వర్గాలకు ప్రస్తుతం అమలులో ఉన్న వివిధ బీమా పథకాలను ఈ



ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం గొడుగు కిందకు వస్తాయని స్పష్టం చేశారు. వివిధ శాఖల్లోద్వారా ప్రస్తుతం ఉన్న నేతన్న, గౌడ, కార్మిక, మత్స్యకారులకు అమలులో ఉన్న రెండు లక్షల రూపాయల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకురావడం ద్వారా ఐదు లక్షల రూపాయలకు పెరుగుతాయని అన్నారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబంలోని సభ్యులందరూ ఈ పథకంలో నమోదు చేసుకునేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు అన్ని మాధ్యమాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. పథకం మార్గదర్శకాలను అధికారులు కచ్చితంగా పాటిస్తూ, నమోదు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు.దాదాపు నెలరోజుల పాటు కొనసాగే ఈ నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఈ భీమా నమోదుకు ప్రత్యేక యాప్ కు కూడా రూపొందిస్తున్నామని, ఆన్-లైన్ లోనూ నమోదుకు దరకాస్తులను అందుబాటులో ఉంచాలన్నారు.

జనగామ జిల్లాలో వరుస దొంగల ఆట కట్టించిన రఘునాథపల్లి పోలీసులు

-ముగ్గురు నిందితులను అరెస్ట్, చేసిన రఘునాథ్ పల్లి ఎస్సై భరత్ వారి నుండి రూ. 20.50 లక్షల సొత్తు స్వాధీనం

(జనగామనవంబర్ 18 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో రాత్రి సమయాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను రఘునాథపల్లి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి భారీ మొత్తంలో బంగారం, వెండి ఆభరణాలతో పాటు మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ భీం శర్మ వెల్లడించారు.కిష్టగుడం గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి అచ్యుత్ రెడ్డి, కాంచనపల్లి గ్రామానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ అరవింద్, అలాగే అదే గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి రంజిత్ ముగ్గురు స్నేహితులు కలిసి ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తేల్చారు. నవంబర్ 18, 2026 న రఘునాథపల్లి పోలీసులు కొమ్మల్ల టోల్‌గేట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులు అనుమానాస్పదంగా పట్టుబ



డ్డారు. వారిని విచారించగా రఘునాథపల్లి మరియు ధర్మసాగర్ మండలాల పరిధిలోని పలు ప్రాంతాల్లో చేసిన దొంగతనాల వివరాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల వద్ద నుంచి సుమారు 113.150 గ్రాముల బంగారం (రూ. 15,00,000 విలువ), సుమారు 2,309 గ్రాముల వెండి (రూ. 4,00,000 విలువ) మరియు మూడు ద్విచక్ర వాహనాలు (హీరో గ్రాండర్, హీరో స్ప్లెండర్ ప్రో, కేటీఎం డ్యూక్ - రూ. 1,50,000 విలువ) కలిపి మొత్తం రూ. 20,50, 000/- విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలీసు కమిషనర్ ఆదేశాలు, వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఐపీఎస్ , స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీ భీం శర్మ సూచనల మేరకు, రఘునాథపల్లి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ G. వేణు పర్యవేక్షణలో రఘునాథపల్లి ఎస్సై వీ. భారత్ తన సిబ్బందితో కలిసి ఈ కేసును విజయవంతంగా ఛేదించారు. ప్రతిభ కనబరిచిన ఎస్సై భారత్ మరియు ఇతర పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 (డయల్-112) నంబర్‌కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

-నాగారంలో నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన నాగారం గ్రామ సర్పంచి గొరిగే ఉప్పలమ్మ బిక్షపతి

(జనగామ నవంబర్ 18 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం నాగారం గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో భాగంగా నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు నాగారం గ్రామంలో ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గోరిగే ఉప్పలమ్మ బిక్షపతి చేతుల మీదుగా నూతన పింఛనుదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గొరిగి ఉప్పలమ్మ బిక్షపతి మాట్లాడుతూ. ప్రభుత్వం అర్హులైన పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని



పేర్కొన్నారు. పింఛన్ల ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కలగడంతో పాటు వారి జీవనానికి కొంత ఊరట లభిస్తుందని తెలిపారు.గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేస్తారని, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడతామని పేర్కొన్నారు. నూతనంగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బోట్ల హరీష్, వార్డు మెంబర్లు స్థానిక రాములు, మిద్దెపాక నాగేష్, గ్రామ పెద్దలు గోరిగే అనిల్, మిద్దెపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వవిప్,ఆలేరుశాసనసభ్యు లు బీర్ల ఐలయ్య చేతులమీదు గా సిలక గోరింక ఫోక్ సాంగ్ ప్రోమో గ్రాండ్ లాంచ్

తెహెల్కా న్యూస్ భువనగిరి 18-11-2026.



ప్రభుత్వవిప్, ఆలేరుశా సనసభ్యు లు బీర్ల ఐలయ్య చేతుల మీదు గా సిలకగోరింక ఫోక్ సాంగ్ ప్రో మో విడుదల చేయ డం జరిగింది. యాదాద్రి క్రియేషన్స్ యూట్యూ బ్ ఛానల్ ఆధ్వర్యంలో మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ నిర్మాతగా, రామ్ పీకే రచయి తగా,కళ్యాణ్ కీస్ సంగీత దర్శకుడుగా రూపుదిద్దు కున్న ఈ పాట ప్రేక్షకులను ఆక ర్షించి ఘన విజయం సాధించాల ని ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య టీం సభ్యులకు శుభా కాంక్షలు తెలియ జేశారు. పాట చాలా బాగుంది అందరూ చూసి ఆదరిం చాలని, యాదాద్రి క్రియేష న్స్ టీంను ఆశీర్వదించాలని కోరారు. యాదాద్రి క్రియేషన్స్ యూట్యూ బ్ ఛానల్ లో విడుదలయ్యే ప్రతి పాటఎమ్మెల్యే చేతులమీ దుగానే విడుదల కావడం మా అదృష్టం గా భావిస్తున్నట్టు సిలకా గోరింక పాట టీం సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ఆలేరు మార్కె ట్ కమిటీ చైర్మన్ సుదగాని మల్లే ష్ గౌడ్, PACS వంగపల్లి చైర్మన్ నెమ్మని సుబ్రహ్మణ్యం,క్యాసగల్ల చందు,రంగు జాహింగీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ మంజూరి పత్రాలను పంపి ణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



తెహెల్కా న్యూస్ భువనగిరి 18-11-2026.

మోటకొండూరు మండల కేంద్రం లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో నూతనంగా మంజూరి అయిన పెన్షన్ పత్రాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి పాల్గొన్నారు. సంజీవరెడ్డి మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో నిర్లక్ష్యంతో నూతన పెన్షన్లు మంజూరి చేయకుండా జాప్యం చేయడం జరిగింది. మన ప్రజ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి లబ్ధి దారునికి పెన్ష లను మంజూరి చేసి వారికి అందించడం జరుగు తుంది. మన కాం గ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి గా నెరవేస్తూ వస్తూ తుంది అని అన్నారు.ఇప్పటి వరకు ఇందిర మ్మఇండ్లు,రేషన్ కార్డులను అర్హు లందరికీ అందించడం జరిగింది. అని ఇది ప్రజప్రభుత్వం అని ప్రజాలవద్దకే పాలన అనిఆశాభా వం వ్యక్తం చేశారు.

నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

-అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



(యాదాద్రి నవంబర్ 18తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన 416 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేద, మధ్యత రగతి కుటుంబాల అభ్యున్నతికి కృషి చేస్తోందని సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహి ళలకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో నూతన పెన్షన్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. మోటకొండూరు మండలంలో 416 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ పెన్షన్లు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని అన్నారు.

పెన్షన్ హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబోలు నరసింహారెడ్డి..

హైదరాబాద్: నవంబర్ 18 తెహెల్కా న్యూస్ ;

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబోలు నరసింహారెడ్డి విమర్శించారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు ఇచ్చిన పెన్షన్ పెంపు హామీలను ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రస్తుతం అందిస్తున్న ఆసరా పెన్షన్‌ను నెలకు రూ.2,016 నుంచి రూ.4,000కు పెంచుతామని, వికలాంగులకు నెలకు రూ.6,000 పెన్షన్ అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఆ హామీలు అమలుకు నోచుకోకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండగా, మరోవైపు మందులు, వైద్య ఖర్చులు భారంగా మారడంతో పెన్షన్లపై ఆధారపడుతున్న వృద్ధులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వికలాంగులు ఇతరులపై ఆధారపడకుండా గౌరవంగా జీవించేందుకు రూ.6,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం వారి జీవితాలపై ప్రభావం చూపుతోందన్నారు. అదేవిధంగా కొత్తగా పెన్షన్‌కు అర్హత పొందిన అనేకమంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాక ఎదురు చూస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి జాప్యం లేకుండా పెన్షన్లు మంజూరు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన రూ.4,000 ఆసరా పెన్షన్, వికలాంగులకు రూ.6,000 పెన్షన్ హామీలను ఎప్పుడు అమలు చేస్తారని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఎప్పుడు పెన్షన్లు మంజూరు చేస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెన్షన్ పెంపుపై నిర్దిష్ట గడువును ప్రకటించకుండా ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తోందని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను మాటలకే పరిమితం చేయకుండా తక్షణమే



అమలు చేయాలని ఎర్రబోలు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని, వారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పెన్షన్ పెంపుపై వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున వారి సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు.


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,33,250	10gms
22 kt	₹	1,22,150	10gms
SILVER	₹	1,71,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నూతనంగా మరో 6,685 మందికి పింఛన్ల మంజూరు ఘనంగా పంపిణీ కార్యక్రమ

కుత్బుల్లాపూర్ : నవంబర్ 18 : తెహెల్కా న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (కాంగ్రెస్) ఆధ్వర్యంలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కేవీఆర్ గార్డెన్స్ (కొంపల్లి) నందు అర్హులైన నిరుపేదలకు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మరో 6,685 మందికి పింఛన్లు మంజూరు చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం కొంపల్లిలోని కేవీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నూతన పింఛన్ల మంజూరుతో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చింతల్ - 1,657, దుండిగల్ - 793, గాజులరామారం - 1,214, కొంపల్లి - 1,465, నిజాంపేట మున్సిపల్ పరిధిలో 520, కుత్బుల్లాపూర్ - 1,036, మందికి నూతనంగా పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు. డిసెంబర్ నెల నుండి, 6,685 మంది లబ్ధిదారుల ఖాతాలకు పెన్షన్ అందనుంది.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పింకేష్ (ఐఏఎస్) , డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డీసీసీ కమిటీ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, ఐ ఎన్ టి యు సి , ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సాయిబాబా నగర్ డివిజన్ ఆర్జీకే లో సమస్యల పరిష్కారానికి వారాల వినోద్ కుమార్



కుత్బుల్లాపూర్ : నవంబర్ 18 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ సాయిబాబా నగర్ డివిజన్ లో గల ఆర్జీకే లోని సమస్యలను మహిళలు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్ తెలపడంతో వారి సమస్యలపై ఈరోజు ఆర్జీకే లోని సమస్యల వద్దకే స్వయంగా వారాల వినోద్ కుమార్ వెల్లడిం చారు సమస్యలన్నీ క్షుణ్ణంగా విని, సమస్యకు పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లితారా సింగ్ రాజ్ కుమార్ ముది రాజ్, డి. రాజు యాదవ్ , ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ శివ, నారాయణ, శంకర్, శ్యామ్ నిరంజన్ తదితరులు పాల్గొనడం జరిగింది. పజా సమ స్యల పరిష్కారమే తమ ధ్యేయమని, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని వినోద్ కుమార్ తెలిపారు.

22వ వార్డు చేయూతమంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే కుంభం.



తెహెల్కా న్యూస్ భువనగిరి 18-11-2026.

పట్టణంలోని శూఖ ప్యాలె స్ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిచేతు ల మీదుగా 13 మంది లబ్దిదారు లకు పెన్షన్ మంజూరు పత్రాలను కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ఆధ్వ ర్యంలో అందజేయడం జరిగింది.గత 10 సంవత్సరాల నిరీక్షణకు తెరపడి కాంగ్రెస్ ప్రభుత్వంలో పెన్షన్లు ఇవ్వడంతో లబ్ధిదారుల ముఖాలు ఆనందంతో నిండిపో యాయి. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల,నాయకులు చల్ల కిషోర్,కమిషనరు చంద్రప్ర కాష్ రెడ్డి,వార్డు ఆఫీసరుప్రణయ్ తదితరులు పాల్గొన్నారు..

లక్ష తులసి కుండీల పంపిణీకి శ్రీకారం

-ఎల్.బి.నగర్,నవంబర్ 18,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఎల్.బి.నగర్ నియోజకవర్గాన్ని తులసి వనంగా తీర్చిదిద్దే ఆలోచనతో కార్తీక క్షీరాబ్ధి ద్వాదశిని పురస్కరించుకుని సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాల, వనస్థలిపురం మొదటి ముద్ద, పద్మావతి కాలని వెంకటేశ్వర స్వామి దేవాలయం వేదికలుగా జాగృతి అభ్యుదయ సంఘం లక్ష తులసి,ఔషధ మొక్కల కుండీల పంఎణీని ప్రారంభించారు. ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి చౌడూరి నరసింహారావు, బి.ఎన్.రెడ్డి డివిజన్ మాజీ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు హాజరై పంపిణీని ప్రారంభించారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గాన్ని తులసివనంగా చూడాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టామని జాగృతి ఛైర్మన్ భావన శ్రీనివాస్ వెల్లడి. ప్రకృతిలో సహజంగా లభించే ఔషధ మొక్కలతో వాతావరణం శుద్ధితో పాటు ఆరోగ్యం చేకూరుతుందని, తద్వారా మనిషి మనసు పవిత్రమై సానుకూల దృక్పథం వైపు మళ్ళే అవకాశాలుంటాయని, మొక్కలను పూజించే మన సంస్కృతిలో సైన్స్ దాగి ఉందని వక్తలు ఉద్ఘాటించారు. చలికాలంలో ఉసిరి చెట్టు క్రింద కూర్చోడం, ఉసిరిని ఏదొక రూపంలో తినడం వలన కఫ సంబంధ వ్యాధుల్ని దూరం చేయొచ్చన్నారు. రాజకీయ వ్యవస్థలో నేడు జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో చోటుచేసుకుంటున్న అవినీతి అక్రమాల స్థానంలో ఈ.సీ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు జరిగి ప్రజాస్వామ్యం కాపాడబడాలనే ఆలోచనతో అటు విలువైన ఓటుని కొనే నాయకుల, ఇటు అమ్ముకుంటున్న ఓటర్ల మనసు మారాలని, తులసి మొక్కలతో నియోజకవర్గం అంతా తులసివనంగా ప్రక్షాళన జరగాలనే లక్ష్యంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఒక మహా యజ్ఞంలా భావించి ప్రారంభించామని రైట్ ఓట్ ఛాలెంజ్ ఉద్యమం చేస్తున్న జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ అన్నారు. శ్వాస, దగ్గు, ఆయాసం, షుగర్, కిడ్నీస్టోన్స్, క్యాన్సర్, మంద బుద్ధి, నెమ్ము, కీళ్ల నొప్పులు, మల బద్దకం, నరాల బలహీనతను తగ్గించే పలు రకాల మొక్కలను వరకు 5000 పంచినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఖర్చుతో కూడుకున్న తిరిగి వాడుకునే కుండీలలోనే మొక్కలను



దాతల సహకారంతో పంచుతున్నామన్నారు. కార్యక్రమంలో సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ వి దినేష్, డాక్టర్ విజయ్, గోరక్షక్ ప్రముఖ్ యాదగిరిరావు, లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య సంఘం, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రవీందర్ రెడ్డి, సునీల్ గుప్త, రేణికుంట కళ్యాణ్, నాగేంద్ర, కొలిశెట్టి సంజయ్ కుమార్, క్రిష్ణవేణి, వెంకటేశ్వర స్వామి ఆలయం ఛైర్మన్ చంద్రశేఖర్, దాతలు యాదా రామలింగేశ్వరరావు, బండి లక్ష్మణరావు, రేచింతల పావని, చేబ్రోలు శ్రీనివాసులు, జాగృతి ప్రతినిధులు శ్రీరంగ నాథ్, సిహెచ్ వి.ఆర్.కె మూర్తి, శరత్ కుమార్, ఆనబత్తుల సత్యనారాయణ, పద్మజ యద్దనపూడి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

నూతన చేయొత పెన్షన్ పత్రాలు అందించిన 25వ వార్డ్ కౌన్సిలర్



తెహెల్కా న్యూస్ భువనగిరి 18-11-2026.

నూతన చేయొత పెన్షన్ మంజూరు కార్యక్రమంలో భువ నగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా 25 వ వార్డ్ లో 30పెన్షన్ లు ఇప్పిం చడం జరిగింది. నలభై అప్లికేషన్ లు అప్లై చేయగామిగత 10 అప్లికేషన్ లలో తప్పులు ఉండటం వల్లనో లేక కొన్ని పేపర్ లు జత చేయక వల్ల రాలేదు వారిని తిరి గి ఎంక్వయిరీ చేసి ఇప్పించడం జరుగుతుంది. మా వార్డులో 30 పెన్షన్ లని శాంక్షన్ అయినందు కు ఎమ్మెల్యేకి మున్సిపాలిటీ చైర్మన్ శ్రీవాణి రవికుమార్ కి మున్సిపాలిటీ పాలక వర్గానికి మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలియజేశారు.

నాగోల్ పరిధిలో చెట్టు కూలి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

ఎల్.బి.నగర్,నవంబర్ 18తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

నాగోల్: సాయికుమార్ (29), సుమ వెంకటేశ్వర కాలనీ, ఇందు ఆరణ్య నివాసి. ఇతను ఇన్ఫోసిస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో గత ఐదు సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్నాడు. ఈరోజు సాయంత్రం సుమారు 4:00 గంటల సమయంలో గ్యాస్ బుక్ చేసేందుకు ఇందు ఆరణ్య నుంచి గౌరెల్లి వైపు వెళ్తుండగా, గుంటూరు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపానికి చేరుకోగానే రోడ్డు పక్కన ఉన్న ఎండిపోయిన చెట్టు అకస్మాత్తుగా అతనిపై కూలిపడింది. దీంతో సాయికు మార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై తదుపరి వివరాలు సేకరించాల్సి ఉంది.



చేయుత పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట



ఎల్.బి.నగర్,నవంబర్ 18,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని చంపాపేట్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన చేయుత పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి మరియు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి పాల్గొనడం జరిగింది. దానిలో భాగంగా ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సభా వేదిక మీద ప్రోటోకాల్ లేని వ్యక్తులు కూడా కూర్చోవడం వల్ల సుధీర్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయడం వల్ల ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది.దానికి సుధీర్ రెడ్డి స్టేజి పైన పడుకుని నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

-జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి.రాములు



తెహెల్కా న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 18 :

జిల్లాలో చేపడుతున్న భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం మద్దికల్ గ్రామాన్ని తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, ఉపసర్పంచ్ లతో కలిసి సందర్శించి రీసర్వే పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... భవిష్యత్తులో భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. రైతులు రీసర్వే ప్రక్రియకు సహకరిస్తుండటం సంతోషంగా ఉందని తెలిపారు.పనుల నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామసభలో తహసిల్దార్‌తో కలిసి హాజరయ్యారు. గ్రామసభలో రీసర్వే ప్రక్రియకు సంబంధించిన అంశాలను పరిశీలించి,రైతుల భాగస్వామ్యంతో పనులను సమర్థవ ంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం జైపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీసర్వే ప్రక్రియ,కోర్టు కేసులు,జి.ఓ. ఎం.ఎస్.నంబర్ 76, జి.ఓ. ఎం.ఎస్. నంబర్ 59, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ, భూ భారతి ఫైళ్లు,మీ- సేవ ద్వారా జారీ చేయవలసిన సర్టిఫికెట్ల పెండింగ్పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రీసర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్క రించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హైటెక్స్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ - మంత్రి కోమటిరెడ్డి





హైదరాబాద్,నవంబర్18తెహెల్కా న్యూస్:

నవంబర్ 19 నుంచి 22 వరకు హైదరాబాద్ హైటెక్స్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (IRC) సమావేశాలు జరగనున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని అన్నారు.కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని వ్యక్తిగతంగా కలిసి తెలంగాణలో నిర్వహించాలని కోరగా అంగీకరించారని, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఉదయం 11.30 గంటలకు గడ్కరీ సదస్సును ప్రారంభిస్తారని, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, కేంద్ర, ఇతర రాష్ట్రాల మంత్రులు హాజరవుతారని చెప్పారు.3500 మంది నిపుణులు, ఇంజినీర్లు పాల్గొంటారని, 400 స్టాళ్లు, 19 టెక్నికల్ సెషన్లు ఉంటాయని తెలిపారు. గ్రీన్ రోడ్లు, AI, డిజిటల్ టెక్నాలజీ, రోడ్ సేఫ్టీ, Right to Walk అంశాలపై చర్చ జరుగు తుందన్నారు. 1934లో ఏర్పాటైన IRC సమావేశాలు హైదరాబాద్‌లో ఇది 7వ సారి అని గుర్తు చేశారు. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్-విజయవాడ విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్, ఫ్యూచర్ సిటీ-బందర్ పోర్టు హైవే ప్రాజెక్టులపై దృష్టి పెట్టామని, 2026-27 బడ్జెట్‌లో రూ.5,677 కోట్లు కేటాయించామన్నారు.

అఖిలభారత రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

-ఏఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అశోక్ దావలే, విజూకృష్ణన్
- కోశాధికారిగా పుష్పేంద్ర త్యాగి
- ఆఫీస్ బేరర్లుగా 27 మంది
- 86 మందితో సికేసి, 167 మందితో ఏఐకేఎస్ కమిటీ ఏర్పాటు

నల్లగొండ, నవంబర్ 18 (బ్యూరో చీఫ్ వైవి)

అఖిల భారత కిసాన్ మహాసభ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అశోక్ దావలే, విజూ కృష్ణన్, కోశాధికారిగా పుష్పేంద్ర త్యాగి ఎన్నికయ్యారు. నల్లగొండలోని సారంపల్లి మల్లారెడ్డి నగర్ లో గల అచ్యుతానంద్ హాల్లోని శంకరయ్య వేదికగా జరుగుతున్న ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభలో బుధవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మొత్తం 167 మందితో ఏఐకేఎస్ జాతీయ కమిటీని ఏర్పాటు చేశారు. అందులో నుంచి 86 మందితో సెంట్రల్ కిసాన్ కౌన్సిల్ ను ఏర్పాటు చేశారు. 27 మందిని ఆఫీస్ బేరర్లుగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా హన్నన్ మొల్లా, అమ్రారామ్, ఈపి జయరాజన్, అమాల్ హల్దార్, ఏం. విజయ్ కుమార్, ఎస్.కే. ప్రీజా, ఇంద్రజిత్ సింగ్, జితేందర్ చౌదరి, బాదల్ సరోజ్, వినోద్ కుమార్, ముక్తుసింగ్, డి.రవీందర్ ఉండనున్నారు. సంయుక్త కార్యదర్శులుగా పి. కృష్ణ ప్రసాద్, అవదేశ్ కుమార్, మరియం దావలే, కెఎన్ బాలగోపాల్, వల్సన్ పనోలి, అజిత్ నావలే, రతన్ దాస్, పరేష్పాల్, టీ. సాగర్, పోతినేని సుదర్శన్, స్వామి నటరాజన్, ప్రభాకర్ రెడ్డి ఉండనున్నారు. తెలంగాణ నుంచి ఏఐకేఎస్ జాతీయ కమిటీలోకి 8 మంది ఎన్నికయ్యారు. అందులో టీ సాగర్, పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, బి రాంబాబు, పి.జంగారెడ్డి, కందాల ప్రమీల మూడ్ శోభన్ ఉన్నారు. వీరిలో నుంచి సికేసిలోకి టీ.సాగర్, పి.సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి



ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఏఐకేఎస్ జాతీయ కమిటీలోకి ఐదుగురిని తీసుకున్నారు. అందులో ప్రభాకర్ రెడ్డి, వి.కృష్ణయ్య, సూర్యనారాయణ, ఏం. హరిబాబు, బి బలరామ్ ఉన్నారు. వీరిలో నుంచి సీకేసీలోకి ప్రభాకర్ రెడ్డి, కృష్ణయ్య, ఎం హరిబాబును తీసుకున్నారు

AO-1: శ్రీ డొంకేన రవీందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ (టెన్యూర్), ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు, పెద్దపల్లి; A-2: రెడ్డిరాజుల రాజయ్య, ప్రైవేట్ వ్యక్తి - ఏసీబీ కి చిక్కారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

నిందితుడైన అధికారి (AO-1) శ్రీ డొంకేన రవీందర్ (తండ్రి: మల్లయ్య, వయస్సు: 58 ఏళ్లు, వృత్తి: పబ్లిక్ ప్రాసిక్యూటర్ - టెన్యూర్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు) మరియు A-2 శ్రీ రెడ్డిరాజుల రాజయ్య (తండ్రి: రాజకొమురయ్య, ప్రైవేట్ వ్యక్తి)లను కరీంనగర్ ఏసీబీ విభాగం అధికారులు పట్టుకున్నారు. పెద్దపల్లి పట్టణంలోని AO-1 నివాసంలో ఈ ఘటన జరిగింది. ధర్మారం పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 12/2023 కేసులో, నిందితులకు అనుకూలంగా సాక్షులను విచారించేలా చేసి, కేసును వారి నిర్దోషులుగా (acquittal) ముగించేందుకు, AO-1 లంచం డిమాండ్ చేశారు. ఫిర్యాదుదారుని అభ్యర్థన మేరకు, మొదట రూ. 2,00,000గా ఉన్న లంచం మొత్తాన్ని ఆయన రూ. 1,50,000కు తగ్గించారు. ఈ మొత్తాన్ని A-2 ద్వారా AO-1 స్వీకరించారు. A-2 ధరించిన ప్యాంటు ఎడమ వైపు జేబులో నుండి రూ. 1,50,000 లంచం సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రసాయన పరీక్ష (ఎఫ్టవఎఅఝశ్రీ వర్) నిర్వహించగా, A-2 యొక్క కుడి మరియు ఎడమ చేతి వేళ్లపై లంచం తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. తద్వారా, AO-1 తన అధికార హోదాను దుర్వినియోగం చేస్తూ, అక్రమ లబ్ధి పొందేందుకు తన విధులను అక్రమంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వహించారు. దీనితో,AO-1, A-2లను అదుపులోకి తీసుకుని, అరెస్టు చేసి, కరీంనగర్‌లోని ఎస్‌పీఈ & ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. ప్రస్తుతం ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్-ఫ్రీ నంబర్):

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్-ఫ్రీ నంబర్ '1064'ను సంప్రదించవచ్చు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB) మరియు ఎక్స్ (గతంలో



ట్విట్టర్ - @Telangana ACB) వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు. ప్రజలు సులభంగా ఏసీబీని సంప్రదించేందుకు వీలుగా, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) ప్రదర్శించబడింది. ఫిర్యాదుదారుని పేరు మరియు ఇతర వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.

మహబూబాబాద్ జిల్లా, మోదుగడ్డ తండా సర్పంచ్ శ్రీ ధరావత్ వీరు ఏసీబీ కి చిక్కారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

మహబూబాబాద్ జిల్లా, సీరోలు మండలం, మోదుగడ్డ తండా సర్పంచ్ శ్రీ ధరావత్ వీరు (నిందితుడు), ఖమ్మంలోని ఫిర్యాదుదారుని కార్యాలయంలో ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. మొత్తం రూ. 13,00,000 లంచం డిమాండ్ చేయగా, అందులో మొదటి విడతగా రూ. 2,00,000 తీసుకుంటుండగా వరంగల్ ఏసీబీ బృందం ఆయనను అదుపులోకి తీసుకుంది. నిందితుడు మొదట రూ. 30,00,000 లంచం డిమాండ్ చేశారు, ఆ తర్వాత దానిని రూ. 13,00,000కు తగ్గించారు. 'శారద స్టోనెక్స్' (M/s. Sharada Stonex), 'ప్రీమియర్ గ్రానైట్స్' (M/s. Premier Granites) మరియు 'రాశి గ్రానైట్స్' (M/s. Rasi Granites) సంస్థల క్వారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడటానికి మరియు వారి గ్రానైట్ వ్యాపారం సజావుగా సాగేలా సహకరించేందుకు ఆయన ఈ లంచాన్ని డిమాండ్ చేశారు. దాడి (ట్రాప్) సమయంలో, లంచం సొమ్ము రూ. 2,00,000ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు తన అధికార హోదాను దుర్వినియోగం చేస్తూ, అక్రమ లబ్ధి పొందేందుకు తన విధులను అసమంజసంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వహించారు.నిందితుడిని అరెస్టు చేసి, వరంగల్‌లోని ఎస్‌పీఈ (SPE) & ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచారు. టోల్ ఫ్రీ నంబర్: 1064. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ '1064'ను సంప్రదించవచ్చు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), మరియు ఎక్స్/ట్విట్టర్ (@Telangana ACB) వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాన బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన



క్యూఆర్ కోడ్ (QR Code) అందుబాటులో ఉంది. బాధితుడు/ఫిర్యాదుదారుని పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

జర్నలిస్టులను ఆర్య వైశ్య మహిళా సంఘం నాయకులు ఘనంగా సన్మానం





-ప్రజా సమస్యల పరిష్కారానికి
-ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టులు

తెహెల్కా న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 18 :

ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారదులుగా ఉంటూ ఎల్లవేళలా ప్రజా సంక్షేమానికి పాటుపడేవారు జర్నలిస్టులని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ముఖ్య సలహాదారు,మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య,జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు పేర్కొ న్నారు. జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యం లో మంగళవారం రాత్రి స్థానిక ఆర్యవైశ్య భవన్ లో జర్నలిస్టుడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది పాత్రికేయులకు శాలువాలతో ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైందని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, నిజాన్ని నిర్భయంగా రాస్తూ సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు పాటు పడుతున్నారని అన్నారు. జర్నలిస్టులు కూడా ఐక్యతతో ముందుకు పోయి తమ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు నరేందుల సాహితి మాట్లాడుతూ...సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు చేరవేస్తూ వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టుల సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రజలకు నిజా నిజాలను తెలియజేయడంలో పాత్రికేయుల బాధ్యత ఎంతో గొప్పదని పేర్కొన్నారు.ఐక్య వ్యాపార సంఘం అధ్య క్షుడు మైలారపు సుధాకర్ మాట్లాడుతూ... సమా జంలో అన్యాయానికి గురవుతున్న నిరుపేదలకు జర్నలిస్టులు అండగా నిలుస్తున్నారని వారి సమ స్యలను వార్తల రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుండడం హర్షనీయమన్నారు. అనంతరం జర్నలిస్టులను మహిళా సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి పల్లెర్ల ఆరతి,కోశాధికారి కాసం స్వప్న,పట్టణ సంఘం అధ్యక్షులు చెట్ల రమేష్,ప్రధాన కార్యదర్శి నల్మాస్ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓజ్జల శ్రీనివాస్, కోశాధికారి నరేందుల రమేష్,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గౌరిశెట్టి శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ కొంజర్ల ప్రసాద్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పిఆర్ఓ కొంజర్ల శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షులు గడ్డం వికాస్ ప్రధాన కార్యదర్శి రంజిత్, జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దుకూరి రాజ్ కుమార్, మహిళా సంఘం,గౌరవ సలహాదారులు ఉత్తూరు రజిత,చెట్ల రమ్య, జర్నలిస్టులను తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

బైక్‌లో కారులాంటి ఫీచర్లు.. ట్రయంఫ్ 2027 స్ట్రీట్ ట్రిపుల్ 798 ఆర్ఎస్ అదిరిపోయే ఎంట్రీ



సాధారణంగా లగ్జరీ కార్లలో మాత్రమే కనిపించే వైర్‌లెస్ యాపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోతో పాటు వాయిస్ కంట్రోల్ సదుపాయాన్ని ఏకంగా ఒక స్పోర్ట్స్ బైక్‌లోకి తెస్తూ ట్రయంఫ్ సరికొత్త సంచలనానికి తెరలేపింది. భారత మార్కెట్లోకి అత్యంత శక్తిమంతమైన '2027 ట్రయంఫ్ స్ట్రీట్ ట్రిపుల్ 798 ఆర్ఎస్' సూపర్ బైక్‌ను విడుదల చేసింది. 7 అంగుళాల టీఎఫ్‌టీ టచ్‌స్క్రీన్ డిస్‌ప్లేతో నేరుగా స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ ఫీచర్‌ను అందిస్తూ రూ.14.39 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో ఈ బైక్‌ను భారతీయ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.పాత తరం మోడల్‌లో ఉన్న 765సీసీ ఇంజిన్ స్థానంలో మోటో2 రేసింగ్ ప్రేరణతో రూపొందించిన సరికొత్త 798సీసీ త్రీ-సిలిండర్ ఇంజిన్‌ను అమర్చడం దీని మరో ప్రత్యేకత. ఈ భారీ ఇంజిన్ 11,500 ఆర్‌పీఎం వద్ద 135 హెచ్‌పీ పవర్, 9,250 ఆర్‌పీఎం వద్ద 86 ఎన్ఎమ్ గరిష్ఠ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మునుపటి మోడల్‌తో పోలిస్తే ఇది 5 హెచ్‌పీ పవర్, 6 ఎన్ఎమ్ టార్క్‌ను అదనంగా ఇస్తుంది. ఇంజిన్ సామర్థ్యం పెరిగినప్పటికీ, సరికొత్త అల్యూమినియం పెరిమీటర్ ఫ్రేమ్, స్వింగ్‌ఆర్మ్ వాడకం వల్ల బైక్ బరువు పాత మోడల్ కంటే 5 కిలోలు తగ్గి కేవలం 183 కిలోలకు చేరింది.రైడర్ల కోసం 7 రకాల రైడింగ్ మోడ్స్ (ఎకో, రెయిన్, రోడ్, స్పోర్ట్, ట్రాక్, మరో రెండు కస్టమైజ్డ్ సెట్టింగ్స్) అందించారు. భద్రత, నియంత్రణ కోసం కార్నరింగ్ ఏబీఎస్, ట్రాక్షన్ కంట్రోల్, వీలీ కంట్రోల్, లాంచ్ కంట్రోల్, క్రూజ్ కంట్రోల్, బై-డైరెక్షనల్ క్విక్‌షిఫ్టర్ వంటి అధునాతన ఎలక్ట్రానిక్స్ ప్యాకేజీని జోడించారు.

రిజిస్ట్రేషన్ కాకముందే కారు డెలివరీ.. ముంబై డీలర్‌పై సస్పెన్షన్ వేటు



ముంబైలో నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాకముందే లగ్జరీ స్పోర్ట్స్ కారు 'ఫెరారీ'ని కస్టమర్‌కు అందజేసిన ప్రముఖ డీలర్‌షిప్‌పై మహారాష్ట్ర రవాణా శాఖ కఠిన చర్యలు తీసుకుంది. బాంద్రాలోని 'నవనీత్ మోటార్స్' ఔట్‌లెట్ ట్రేడ్ సర్టిఫికెట్‌ను 30 రోజుల పాటు సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాల ప్రకారం, ముంబై లాల్‌బాగ్‌కు చెందిన ఓ వ్యక్తి కొనుగోలు చేసిన ఎరుపు రంగు ఫెరారీ కారును అక్టోబర్ 13నే డీలర్ డెలివరీ చేశారు. ఈ వాహనానికి సంబంధించిన మోటార్ వెహికల్ పన్నును అక్టోబర్ 12న చెల్లించినప్పటికీ, అధికారికంగా వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ మాత్రం అక్టోబర్ 16 వరకు పూర్తి కాలేదు. రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండానే ఈ లగ్జరీ కారు ముంబై రోడ్లపై తిరుగుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వ్యవహారం రవాణా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. దీనిపై స్పందించిన రవాణా కమిషనర్, వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ప్రాంతీయ రవాణా కార్యాలయ (ూూ) అధికారులను ఆదేశించారు. కేంద్ర మోటారు వాహనాల నిబంధనల ప్రకారం, వాహనం రిజిస్ట్రేషన్ పూర్తయి, హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు (ూూూా) తప్పనిసరిగా అమర్చిన తర్వాతే కస్టమర్‌కు వాహనాన్ని అప్పగించాల్సి ఉంటుంది. అయితే నవనీత్ మోటార్స్ ఈ నిబంధనలను బేఖాతరు చేస్తూ, నంబర్ ప్లేట్లు లేకుండానే వాహనాన్ని యజమానికి అప్పగించినట్లు విచారణలో స్పష్టమైంది. ఈ ఉల్లంఘనపై వివరణ కోరుతూ డీలర్‌కు నవంబర్ 6న విచారణకు అవకాశం కల్పించారు. అనంతరం నవంబర్ 12న డీలర్‌షిప్ ట్రేడ్ సర్టిఫికెట్‌ను 30 రోజుల పాటు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సస్పెన్షన్ అమల్లో ఉన్నంత కాలం బాంద్రాలోని ఈ ఔట్‌లెట్ ద్వారా ఎలాంటి వాహనాలను రిజిస్ట్రేషన్ చేయడానికి వీల్లేదు. మరోవైపు, రాష్ట్రంలో పన్ను ఎగవేతదారులపై కూడా మహారాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. స్థానికంగా ఉండే మోటారు వాహన పన్నును ఎగ్గొట్టేందుకు ఇతర రాష్ట్రాల్లో వాహనాలను రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న వారిపై ప్రత్యేక తనిఖీలు ప్రారంభించింది. ఇతర రాష్ట్రాల నంబర్లతో మహారాష్ట్ర రోడ్లపై నిరంతరం తిరిగే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరిస్తూ, వాహన యజమానులు చట్టబద్ధమైన నిబంధనలను పాటించాలని అధికారులు స్పష్టం చేశారు.

ఎస్బీఐ ఖాతాదారులకు అలర్ట్.. తెల్లవారుజామున యూపీఐ సేవలు బంద్

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఖాతాదారులకు ముఖ్య గమనిక. సిస్టమ్ నిర్వహణ (షెడ్యూల్డ్ మెయింటెనెన్స్) పనుల కారణంగా నవంబర్ 19 (గురువారం) తెల్లవారుజామున ఎస్బీఐ యూపీఐ (UPI) సేవలు తాత్కాలికంగా నిలిచిపోనున్నాయి. బ్యాంక్ వెల్లడించిన వివరాల ప్రకారం, నవంబర్ 19న తెల్లవారుజామున 1:15 గంటల నుంచి 2:00 గంటల వరకు (IST) దాదాపు 45 నిమిషాల పాటు యూపీఐ సేవలు అందుబాటులో ఉండవు. ఒకవేళ మెయింటెనెన్స్ పనులు నిర్ణీత సమయం కంటే ముందే పూర్తయితే, సేవలు అంతకంటే ముందే పునరుద్ధరించబడతాయి. ఈ 45 నిమిషాల వ్యవధిలో ఎస్బీఐ ఖాతాలతో లింక్ అయి ఉన్న సాధారణ యూపీఐ లావాదేవీలు నిలిచిపోతాయి. ముఖ్యంగా గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం వంటి థర్డ్ పార్టీ యూపీఐ యాప్‌ల ద్వారా ఎస్బీఐ ఖాతా నుంచి నగదు పంపడం లేదా స్వీకరించడం సాధ్యం కాదు. అయితే, వినియోగదారులకు పూర్తిగా ఇబ్బంది కలగకుండా యూపీఐ లైట్ (UPI Lite) సేవలు మాత్రం యథావిధిగా పనిచేస్తాయని బ్యాంక్ స్పష్టం చేసింది. అత్యవసర లేదా చిన్న మొత్తాల చెల్లింపుల కోసం ఖాతాదారులు ముందుగానే యూపీఐ లైట్‌ను యాక్టివేట్ చేసుకుని, అందులో నగదును లోడ్ చేసుకోవాలని ఎస్బీఐ అధికారులు సూచించారు. ఈ అంశంపై ఎస్బీఐ అధికారిక ప్రకటన విడుదల చేస్తూ, "షెడ్యూల్డ్ మెయింటెనెన్స్ పనుల కారణంగా 19.11.2026న తెల్లవారుజామున 01:15 గంటల నుంచి 02:00 గంటల (IST) వరకు ఎస్బీఐ యూపీఐ సేవలు తాత్కాలికంగా అందుబాటులో ఉండవు. అయితే, ఈ పనులు షెడ్యూల్ కంటే ముందే పూర్తయ్యే అవకాశం కూడా ఉంది. అంతరాయం లేని సేవల కోసం ఖాతాదారులు యూపీఐ లైట్ సేవలను వినియోగించుకోవచ్చు. వినియోగదారులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నాం" అని పేర్కొంది.

సీఎస్‌కేలో ఓ ఆటగాడు ధోనీని తిట్టాడా? మిస్టర్ కూల్ సమాధానం వింటే సలాం చేస్తారు!



భారత క్రికెట్ దిగ్గజం, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) మాజీ సారథి ఎంఎస్ ధోనీ నాయకత్వ పటిమ, మైదానంలో అతడు ప్రదర్శించే సంయమనం గురించి క్రికెట్ ప్రపంచానికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఐపీఎల్ 2023 సీజన్ సమయంలో చెన్నై జట్టుకు చెందిన ఓ యువ ఆటగాడు ధోనీతో అత్యంత అనుచితంగా ప్రవర్తించాడని, చివరికి అతడిని దుర్భాషలాడాడని టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా సంచలన విషయాన్ని వెల్లడిం చాడు. ధోనీ ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో, అతడి అసమాన కెప్టెన్సీ శైలిని విశ్లేషిస్తూ చోప్రా తన యూట్యూబ్ ఛానెల్‌లో ఈ ఆసక్తికర ఉదంతాన్ని పంచుకున్నాడు.ఆకాశ్ చోప్రా తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నై సూపర్ కింగ్స్ టైటిల్ గెలిచిన 2023 సీజన్ సమయంలో జట్టులోని ఓ యువ క్రికెటర్ ధోనీతో అనుచితంగా వ్యవహరించాడు. ఆ వివాదం తీవ్ర స్థాయికి చేరడంతో జట్టు సభ్యులు, మేనేజ్‌మెంట్ వర్గాలు తీవ్ర అసహనం వ్యక్తం చేశాయి. సదరు ఆటగాడి ప్రవర్తనను సహించలేక, అతడిని వెంటనే టోర్నీ నుంచి తప్పించి ఇంటికి పంపించేయాలని ధోనీకి గట్టిగా సూచించారు. జట్టులో ఆ ఆటగాడు లేకపోయినా సీఎస్‌కే అద్భుతంగా రాణిస్తోందని, అతని అవసరం జట్టుకు లేదని తేల్చిచెప్పారు. అయి తే, సంక్షోభ సమయాల్లోనూ ప్రశాంతంగా ఆలోచించే ధోనీ వారి ప్రతిపాదనను పూర్తిగా తిరస్కరించాడు. ఆ సమయంలో ధోనీ స్పందించిన తీరు అతడి పరిణతిని తెలియజేస్తుందని చోప్రా వివరించాడు. "అతను మూర్ఖంగా ప్రవర్తిస్తున్నాడు, కానీ నేను ఈ జట్టుకు కెప్టెన్‌ను. నా వ్యక్తిగత అహం (ఇగో) సంతృప్తి పడాల ంటే అతని బ్యాగులు సర్ది ఇంటికి పంపించేయొచ్చు. కానీ అతను జట్టుకు ఉపయోగపడతాడు, చెన్నై జట్టు మ్యాచ్‌లు గెలవడానికి సాయపడతాడు. కాబట్టి నా ఆత్మగౌర వాన్ని, ఇగోను పక్కనపెట్టి అతనితోనే మ్యాచ్‌లు ఆడిస్తాను" అని ధోనీ స్పష్టం చేసినట్లు చోప్రా గుర్తుచేసుకున్నాడు.

మజ్జిగ, రొట్టెలతో బతుకు.. కొడుకును క్రికెటర్ చేసిన తండ్రి!



ప్రతి విజయం వెనుక ఓ అకుంఠిత పోరాటం, అంతులేని త్యాగం ఉంటుందంటారు. సౌరాష్ట్రకు చెందిన 18 ఏళ్ల యువ క్రికెటర్ మోహిత్ ఉల్వా కథ సరిగ్గా అలాంటిదే. తన ప్రతిభ, కఠోర శ్రమతో భారత అండర్-19 జట్టులో స్థానం సంపాదించాడు. అయితే, ఈ విజయం వెనుక అతడి కుటుంబం పడిన కష్టం, తండ్రి పట్టుదల, చెల్లెలి త్యాగం ఉన్నాయి. ఓవైపు తండ్రి సాధారణ జీతం, మరోవైపు క్రికెట్ కోచింగ్ ఖర్చులు.. ఈ రెండింటి మధ్య నలిగిపోతూ, కొన్నిసార్లు మజ్జిగ, రొట్టెలతో కడుపు నింపుకొని కొడుకు కలను బతికించారు. ఈరోజు ఆ కొడుకే వారి కలలను నిజం చేసి, సౌరాష్ట్రకు గర్వకారణంగా నిలిచాడు.మోహిత్ క్రికెట్ ప్రయాణం నగరాల్లోని పెద్ద స్టేడియాల్లో మొదలవ్వలేదు. ఓ పల్లెటూరి గల్లీల్లో టెన్నిస్ బాల్ క్రికెట్‌తో ప్రారంభమైంది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్)లో పనిచేసే అతడి తండ్రి మహేశ్‌భాయ్‌కు క్రికెట్ అంటే ప్రాణం. చిన్న వయసులోనే కొడుకులోని ప్రతిభను గుర్తించి, 2015లో ఏడేళ్ల వయసులో జామ్‌నగర్‌లోని మహేంద్రసింహ్ చౌహాన్ అకాడమీలో చేర్పించారు. మొదట్లో చదువు తప్పించుకోవడానికి క్రికెట్ ఆడటం మొదలుపెట్టిన మోహిత్, క్రమంగా దాన్నే తన జీవితంగా మార్చుకున్నాడు.ఆఫ్ స్పిన్నర్ నుంచి ఫాస్ట్ బౌలర్‌గా.. భారత ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు శిక్షణ ఇచ్చిన కోచ్ మహేంద్రసింహ్ చౌహాన్ వద్దే మోహిత్ కూడా ఓనమాలు నేర్చుకున్నాడు. మొదట్లో ఆఫ్ స్పిన్నర్‌గా కెరీర్ ప్రారంభించినా, మోహిత్ పరుగు, ఫిట్‌నెస్ చూసిన కోచ్.. అతడిని ఫాస్ట్ బౌలర్‌గా మార్చారు. ఆ నిర్ణయమే అతడి కెరీర్‌ను మలుపుతిప్పింది. మిలటరీ తరహా శిక్షణతో అతడిని శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దారు. వారానికి ఆరు రోజులు గ్రౌండ్‌లో ఐదు రౌండ్లు, ఏడో రోజు 25 రౌండ్లు పరుగెత్తించేవారు. ఈ కఠిన శిక్షణే అతనిని రాటుదేల్చింది.

స్పోర్ట్స్

2009 తర్వాత గెలుపే లేదు.. న్యూజిలాండ్‌లో శుభ్‌మన్ గిల్ సేన చరిత్ర తిరగరాస్తుందా?



ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత జట్టు బరిలోకి దిగుతోంది. గురువారం వేకువజామున 3:30 గంటలకు వెల్లింగ్టన్‌లోని బేసిన్ రిజర్వ్ వేదికగా భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య తొలి టెస్టు ప్రారంభం కానుంది. పరిమిత ఓవర్ల సిరీస్‌లలో విజయాలు సాధించినప్పటికీ, సుదీర్ఘ ఫార్మాట్‌లో కివీస్ గడ్డపై టీమిండియాను కఠిన పరీక్ష ఎదురుకానుంది. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న భారత జట్టుకు ఈ రెండు టెస్టుల సిరీస్ అత్యంత కీలకం. ఆ తర్వాత సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో తలపడాల్సి ఉన్న నేపథ్యంలో, ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉండాలంటే ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడం శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని జట్టుకు ఎంతో అవసరం. ఇక్కడ ఏమాత్రం పాయింట్లు కోల్పోయినా ఫైనల్ చేరే మార్గం సంక్లిష్టంగా మారే ప్రమాదం ఉంది. న్యూజిలాండ్ గడ్డపై భారత టెస్ట్ రికార్డు ఆందోళన కలిగిస్తోంది. గత యాభై ఏళ్లలో కివీస్ నేలపై భారత్‌కు దక్కిన ఏకైక టెస్టు విజయం 2009లో ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో (హామిల్టన్) నమోదైంది. మరోవైపు, ఆతిథ్య న్యూజిలాండ్ జట్టు టెస్టుల్లో ఈ ఏడాది జూన్-జులై మాసాల్లో ఇంగ్లండ్‌పై సాధించిన 2-1 సిరీస్ విజయంతో అద్భుతమైన ఫామ్‌లో ఉంది. క్రమశిక్షణతో కూడిన పేస్ బౌలింగ్, సంక్షోభ సమయంలో నిలబడే బ్యాటర్లు కివీస్ బలం. వెల్లింగ్టన్ పిచ్‌పై లభించే స్వింగ్, బౌన్స్‌ను ఉపయోగించుకోవడంలో మ్యాట్ హెన్రీ, జేమీసన్ వంటి బౌలర్లు భారత బ్యాటర్లకు పెను సవాలు విసరనున్నారు. భారత జట్టు విషయానికి వస్తే సీనియర్లతో పాటు యువ ఆటగాళ్ల రాణించడం కీలకం కానుంది. గాయం నుంచి కోలుకుని టెస్టు జట్టులోకి తిరిగి వచ్చిన రిషభ్ పంత్ రాకతో బ్యాటింగ్‌కు దూకుడు తోడైంది.

‘కికు చిరంజీవి’ (జియో హాట్ స్టార్) మూవీ రివ్యూ!

తెలుగు తెరకి పరిచయమైన మరో హీరో ‘కికు యనమల’. ఆయన కథానాయకుడిగా రూపొందిన సినిమానే ‘చిరంజీవి’. ఆరంభంలో ఇదే టైటిల్ అనుకున్నప్పటికీ, కొన్ని అభ్యంతరాల కారణంగా ‘కికు చిరంజీవి’ అంటూ మార్చారు. కథానాయికగా కషిష్ ఖాన్ నటించిన ఈ సినిమాకి శుభసాయి వెంకట్ దర్శకత్వం వహించాడు. ఆగస్టు 28వ తేదీన థియేటర్లకు వచ్చిన ఈ సినిమా, నవంబర్ 18వ తేదీ నుంచి ‘జియో హాట్ స్టార్’లో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. చిరంజీవి (కికు యనమల) ఒక అనాథ. బాబాయ్ (గోపరాజు రమణ) అతనిని పెంచి పెద్ద చేస్తాడు. మంచి ఫొటోగ్రఫర్ గా ‘చిరూ’ తన ప్రొఫెషన్ ను కొనసాగిస్తూ ఉంటాడు. ఇక మానస (కశిష్ ఖాన్) కూడా ఒక అనాథనే. ఆమెను ఓ శ్రీమంతుడు (శ్రీకాంత్ అయ్యంగార్) చేరదీసి పెంచుతాడు. అతని మాట కాదనలేక ఆమె పెళ్లి చేసుకోవాలని అనుకుంటుంది. కానీ పిల్లలను కనకూడదని నిర్ణయించుకుంటుంది. అనాథ పిల్లలను దత్తత చేసుకోవాలని నిర్ణయించుకుంటుంది. అయినా ఆమెను పెళ్లి చేసుకోవడానికి ఒక యువకుడు అంగీకరిస్తాడు. ఆ వ్యక్తిని కలవడం కోసం తన స్నేహితులను తీసుకుని హైదరాబాద్ నుంచి ‘అరకు’ వెళుతుంది మానస. అయితే ఊహించని విధంగా ఆ వ్యక్తి హత్య చేయబడటంతో ఆమె భయపడిపోతుంది. ఆ సమయంలోనే ఆమెకి చిరంజీవి తారసపడతాడు. అతనితో పరిచయం ఆమెకి భయాన్ని పోగొట్టి భవిష్యత్తుపై ఆశను కలిగిస్తుంది. అయితే ఆ సమయంలోనే అతని గురించిన ఒక నిజం ఆమెకి తెలుస్తుంది. చిరంజీవికి గుండె కుడి వైపున ఉందనీ, అతను వేగంగా పరిగెత్తితే ప్రమాదమని. అరకులో ఒక ప్రమాదం బారిన పడిన చిరంజీవిని ఒక డాక్టర్ (ఈశ్వరీరావు) కాపాడుతుంది. చిరంజీవి ఎవరో కాదు, చిన్నతనంలో తనకి దూరమైన తన కొడుకు అని తెలుసుకుంటుంది. చిరంజీవి కోలుకోగానే దగ్గరుండి మానసతో అతని పెళ్లి జరిపిస్తుంది. అయితే ఫస్టు నైట్ సమయంలో చిరంజీవి గుండె ఎడమ వైపున కొట్టుకోవడం, మరుసటి రోజు నుంచి అతని ప్రవర్తనలో మార్పు రావడం మానస పసిగడుతుంది. అతను చిరంజీవి కాదనే అనుమానం ఆమెకి కలుగుతుంది. అదే విషయాన్ని స్నేహితులతో పంచుకుంటుంది. మానసను పెళ్లి చేసుకోవాలనుకున్న వ్యక్తి హత్య చేయబడటంతో, ఆ హత్య గురించిన విచారణ చేపట్టడానికి స్పెషల్ పోలీస్ ఆఫీసర్ గా ‘వెంకట్’ రంగంలోకి దిగుతాడు. ఆ కేసుకు సంబంధించిన సందేహాలు మానస భర్త వైపు చూపిస్తాయి. గతంలో మానసతో ఉన్న పరిచయం కారణంగా, ఈ కేసును వెంకట్ మరింత సీరియస్ గా తీసుకుంటాడు. అతని విచారణలో ఏం తేలుతుంది? చిరంజీవి స్థానంలో ఉన్నదెవరు? చిరంజీవి ఏమయ్యాడు? అనేదే కథ. ప్రేమ .. పెళ్లి .. పిల్లల విషయంలో మానస ఒక స్పష్టమైన అభిప్రాయంతో ఉంటుంది. అలాంటి ఆమెకి దగ్గరవుతూ, ఆమె అభిప్రాయాన్ని మార్చేసి పెళ్లి చేసుకుంటాడు చిరంజీవి. అతను తాను ప్రేమించిన వ్యక్తి కాదని గ్రహించిన మానస ఏం చేస్తుంది? ఆమె జీవితం ఎలాంటి మలుపులు తీసుకుంటుంది? అనేది ఈ కథలోని ప్రధానమైన అంశం. ఈ కథలో హీరో .. హీరోయిన్ .. తనికెళ్ళ భరణి .. ఈశ్వరీరావు అనే నాలుగు బలమైన పాత్రలు కనిపిస్తాయి. ఈ నాలుగు పాత్రల చుట్టూనే ఈ కథ తిరుగుతూ ఉంటుంది. అరకు టూర్ .. చిరంజీవి పరిచయం .. బీచ్ లో గొడవ .. ఈశ్వరీరావు ఎంట్రీతో ఈ కథ ఒక కీలమైన మలుపు దగ్గరికి చేరుకుంటుంది. నెక్స్ట్ ఏం జరుగనుందా? అనే ఒక ఉత్కంఠను రేకెత్తిస్తూ ఇంటర్వెల్ బ్యాంగ్ పడుతుంది. ఇక చిరంజీవిపై మానసకి అనుమానం .. భరణి – ఈశ్వరీరావు పాత్రల నేపథ్యం రివిల్ చేయడంతో ఈ కథ నెక్స్ట్ లెవెల్ కి వెళుతుంది. అప్పటివరకూ సాగిన కథ ఫ్లేవర్ కూడా పూర్తిగా మారిపోతుంది. సైకో .. అతనిని సపోర్టు చేసే పాత్రలతో థ్రిల్లర్ పాళ్లు పెరుగుతూ వెళుతుంది. క్లైమాక్స్ ను కొంతమంది ఆడియన్స్ గెస్ చేయగలిగేలా ఉన్నప్పటికీ, ఇంట్రెస్టింగ్ గానే అనిపిస్తుంది. అయితే కొన్ని సీన్స్ ను చుట్టేయడం .. మరికొన్ని సీన్స్ కాస్త తికమకగా అనిపించడం ఒక లోపంగా అనిపిస్తుంది. కికు యనమల .. కశిష్ ఖాన్ .. ఈశ్వరీరావు .. భరణి నటన ఆకట్టుకుంటుంది. రామకృష్ణ ఫొటోగ్రఫీ .. శేఖర్ చంద్ర సంగీతం .. చోటా కె ప్రసాద్ ఎడిటింగ్ ఫరవాలేదు. ఆరంభంలో కథ కాస్త కొత్తదనం వైపు కనిపించినప్పటికీ, సైకో పాత్ర వైపు టర్న్ అయిన దగ్గర నుంచి రొటీన్ బాటనే పడుతుంది. క్లైమాక్స్ కూడా ప్రేక్షకుల ఊహకు అందే స్థాయిలోనే డిజైన్ చేశారు. మొత్తంగా చూసుకుంటే ఓ మాదిరి కంటెంట్ గానే అనిపిస్తుంది.



మా అమ్మ నా సినిమానే ముందు చూస్తుంది: దుల్కర్ సల్మాన్

మలయాళ స్టార్ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన తాజా తెలుగు చిత్రం ‘ఆకాశంలో ఒక తార’. ఈ సినిమా నవంబర్ 20న బాక్సాఫీస్ ముందుకు రాబోతోంది. ఆసక్తికరమైన విషయమేమిటంటే, సరిగ్గా అదే రోజు ఆయన తండ్రి, దిగ్గజ నటుడు మమ్ముట్టి నటించిన తమిళ చిత్రం ‘ఓం’ కూడా థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద తండ్రీకొడుకుల సినిమాల మధ్య ఆసక్తికరమైన పోటీ నెలకొంది. ఈ పోటీపై దుల్కర్ సల్మాన్ సరదాగా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దర్శకుడు పవన్ సాధినేని రూపొందించిన ‘ఆకాశంలో ఒక తార’ చిత్రానికి సంబంధించి చెన్నైలో నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో దుల్కర్ సల్మాన్ పాల్గొన్నారు. ఒకే రోజున తండ్రీకొడుకుల చిత్రాలు విడుదల కానుండటంతో పోటీ తీవ్రంగా ఉంటుందా? అలాగే ఇంట్లో అమ్మ ఎవరి సినిమాను ముందుగా చూస్తారు? అని విలేకరులు దుల్కర్‌ను ప్రశ్నించారు.ఈ ప్రశ్నకు దుల్కర్ చిరునవ్వుతో బదులిస్తూ.. తన తల్లి ఎల్లప్పుడూ తన వైపే ఉంటుందని, తన సినిమానే ముందుగా చూస్తుం దని చమత్కరించారు. “నేను ఇన్ని సంవత్స రాలుగా నటిస్తున్నాను.. మీ అమ్మ నా సినిమాల గురించి ఎప్పుడూ ఇలా అడగలేదు, అలాగే నా చిత్రాలను ఇంత శ్రద్ధగా ఎప్పుడూ చూడలేదు. నువ్వు ఇండస్ట్రీకి వచ్చాకే నీ సినిమాలన్నింటినీ ఆమె ఎంతో ఆసక్తిగా చూస్తోంది అని మా నాన్న ఎప్పుడూ నాతో అంటుంటారు” అని దుల్కర్ సరదాగా పేర్కొ న్నారు.అనంతరం ఈ పరిణామంపై ఆయన వివరిస్తూ.. ఇది తమకు ఒక గొప్ప ఆశీర్వాదం వంటిదని అన్నారు. “మేమిద్దరం మలయాళ నటు లం. అయినప్పటికీ నా చిత్రం నేరుగా తెలుగులో వస్తుండగా, మా నాన్న చిత్రం ‘ఓం’ నేరుగా తమిళంలో విడుదలవ్వతోంది. ఇద్దరి చిత్రాలు ఒకేసారి రావడం మా ఇద్దరికీ ఎంతో సంతోషక రమైన, గర్వించదగ్గ సందర్భం” అని ఆయన తెలిపారు.ఇక ‘ఆకాశంలో ఒక తార’ విషయానికి వస్తే, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి ఇప్పటికే ‘యూ/ఏ’ సర్టిఫికెట్ జారీ చేసింది. ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. ఈ కథలో.. కల్పన అనే అమ్మాయి బాగా చదువుతుంది. జిల్లాలోనే మొదటి ర్యాంకు సాధిస్తుంది. అయితే ఆమె ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సింది పోయి, తల్లిదండ్రులు సహా చుట్టూ ఉన్నవారంతా నిరుత్సాహపరుస్తూ ఆమెకు వివాహం జరిపిస్తారు. అలాంటి క్లిష్ట సమయంలో ఆమె జీవితంలోకి ‘కృష్ణ’ అనే పాత్ర ప్రవేశించి, ఆమెకు కొండంత అండగా నిలుస్తుంది.ఊరి సరిహ ద్దులు కూడా దాటలేవని నలుగురూ అన్నప్పుడు, భూమి సరిహద్దులను దాటి ఆకాశాన్ని అందుకుం టానని కల్పన నిరూపిస్తుంది.



ఆమె ఆశయాలకు కృష్ణ పూర్తి మద్దతునిచ్చి లక్ష్య సాధనలో తోడుగా నిలుస్తాడు. ఈ చిత్రంలో కృష్ణ పాత్రను దుల్కర్ సల్మాన్ పోషించగా, కథానాయి కగా సాత్విక వీరవల్లి నటిస్తున్నారు.లైట్ బాక్స్ మీడియా పతాకంపై సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. ఈ సినిమాకు మూడుసార్లు జాతీయ అవార్డు గ్రహీత జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం సమకూర్చగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సుజిత్ సారంగ్ కెమెరా బాధ్య తలు నిర్వర్తించారు. జాతీయ అవార్డు గెలుచుకున్న ఎడిటర్ కె.ఎల్. ప్రవీణ్ ఈ చిత్రానికి ఎడిటింగ్ అందించారు. ఈ చిత్రం నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ప్రతి భారతీయుడి రక్తంలో రాముడు ఉన్నాడన్న జావెద్ అక్తర్ వ్యాఖ్యలపై మౌలానా రషీద్ ఆగ్రహం

మతంతో సంబంధం లేకుండా ప్రతి భారతీయుడి రక్తంలో శ్రీరాముడు ఉన్నాడని ప్రముఖ బాలీవుడ్ గీత రచయిత జావెద్ అక్తర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో ‘రామాయణ్’ సినిమా ప్రస్తావన వచ్చినప్పుడు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాముడు కేవలం ఒక దేవుడు లేదా వ్యక్తి మాత్రమే కాదని, ఆయనొక ఆదర్శం, ఒక జీవన విధానమని అక్తర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2004లో షారుక్ ఖాన్ నటించిన ‘స్వదేశ్’ సినిమా కోసం తాను రాసిన ‘పల్ పల్ హై భారీ’ పాటను అక్తర్ గుర్తు చేసుకున్నారు. “మనసులో నుంచి రావణుడిని తీసివేస్తే, ఆ స్థానంలో రాముడు ఉంటాడు” అనే భావాన్ని ఆ పాటలో పొందుపరిచినట్లు వివరించారు. తన వ్యాఖ్యలపై కొందరికి కోపం రావచ్చని, కానీ రాముడి తత్వం భారతీయతతో ముడిపడి ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే, జావెద్ అక్తర్ వ్యాఖ్యలపై ఆల్ ఇండియా ఇమామ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మౌలానా సాజిద్ రషీద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బహిరంగ వేదికలపై తాను నాస్తికుడినని చెప్పుకునే వ్యక్తికి రాముడిపై ఇంత భక్తి ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. బాలీవుడ్‌లో తన పాటలు అమ్ముడుపోవాలనే అక్తర్ ఇలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాముడిపై అంత నమ్మకమే ఉంటే జావెద్ అక్తర్ తన పేరును ‘రామ్ పాల్’గా మార్చుకోవాలని రషీద్ ఎద్దేవా చేశారు. మౌలానా చేసిన ఈ విమర్శలపై జావెద్ అక్తర్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. ప్రస్తుతం వీరిద్దరి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర వాదోపవాదాలకు కారణమవుతున్నాయి.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com